# పేద విద్యార్థులకు ఉచిత వసతి గృహం




**విజయవాడ రామకృష్ణ మిషన్** సీతానగరంలో రామకృష్ణ మిషన్ ఉన్నత పాఠశాలను(6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు - తెలుగు మాధ్యమం) నిర్వహిస్తోంది. బాగా చదువుతున్న బీద విద్యార్థుల కోసం ఉచిత బాలుర వసతి గృహాన్ని కూడా నిర్వహిస్తోంది. ఈ వసతి గృహంలో 5, 6, 7వ తరగతులలో ఉత్తీర్ణులై, ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన బాలురకు మాత్రమే ప్రవేశం లభిస్తుంది.

6, 7, 8వ తరగతులలో ప్రవేశం పొందగోరేవారికి వరుసగా 5,6,7వ తరగతుల పాఠ్యాంశాలపై ప్రవేశ పరీక్ష ఉంటుంది. ఎంపిక అయిన విద్యార్థులకు సీతానగరం రామకృష్ణ మిషన్ ఉన్నత పాఠశాలలోనూ,బాలుర వసతి గృహంలోనూ ఉచిత ప్రవేశం కల్పించబడుతుంది. వసతి గృహంలో ప్రవేశంపై తుది నిర్ణయం రామకృష్ణ మిషన్, సీతానగరం యాజమాన్యం వారిదే.

2017-18 విద్యా సంవత్సరానికి 6, 7, 8వ తరగతులలో ప్రవేశం పొందగోరేవారు అభ్యర్థనను పోస్టుకార్డు (లేదా) ఇ-మెయిల్ ద్వారా తమ పూర్తి చిరునామా, ఫోను/సెల్ నెంబరు తెలియజేస్తూ **2017 ఏప్రిల్ 15 వ తేదీ** లోగా క్రింది చిరునామాకు పంపాలి. ఎంపికైన విద్యార్థులు జూన్ 12వ తేదీన ఇక్కడకు వచ్చి వారం రోజులు వసతి గృహంలో ఉన్న తరువాత వారికి ప్రవేశ, మౌఖిక పరీక్షలు నిర్వహించబడతాయి.

స్వామి శశికాంతానంద
**కార్యదర్శి**

*వివరాలకు:* **రామకృష్ణ మిషన్**
సీతానగరం, తాడేపల్లి (పోస్ట్ & మండలం)
గుంటూరు జిల్లా - 522 501.
ఫోన్: 08645 - 272248, 272656
ఇ-మెయిల్: vijayawada@rkmm.org